విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 31, ఆగష్టు 2024

గ్రీన్‌కో సంస్థపై చర్యలు తీసుకోవాలి

- నష్టపరిహారంలో అవినీతికి పాల్పడిన మాజీ ఎమ్మెల్యేపై విచారణ జరిపించాలి
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ను కలిసిన సీపీఐ నేతలు

విశాలాంధ్ర - నంద్యాల : గ్రీన్‌కో సంస్థపై చర్యలు తీసుకోవావాలని సీపీఐ నాయకులు కోరారు. పాణ్యం మండలం పిన్నాపురం, కందికాయపల్లి గ్రామాల్లో గ్రీన్ సంస్థ ద్వారా పూర్వీకుల నుండి సాగు చేసుకుంటూ పేద ప్రజల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను 2019 నుండి 2024 వరకు బలవంతంగా భూసేకరణ చేసి గ్రీన్‌కో సంస్థ ద్వారా భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించడంలో అనేక అవకతవకలు జరిగాయని, వాటిపై సీఐడీచే విచారణ నిర్వహించిలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎస్.రంగనాయుడు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్‌లు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని గ్రీన్‌కో సంస్థ ద్వారా పాణ్యం మండలం పిన్నాపురం గ్రామం కంది కాయ పల్లిలో సోలార్ హైడల్ ప్రాజెక్టుల ద్వారా సుమారు వేల కోట్ల రూపాయలతో పరిశ్రమలు స్థాపిస్తున్నారన్నారు. ఈ పరిశ్రమల స్థాపనలో రైతుల నుండి భూములను బలవంతంగా లాక్కొని, దౌర్జన్యం చేసి భయ భ్రాంతులకు గురిచేసిన అప్పటి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డాడని, దీనిపై సమగ్ర విచారణ నిర్వహించాలని మంత్రిని కోరారు.

అప్పటి డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున రెడ్డి అండతోనే భూముల కుంభకోణం జరిగిందని, డిప్యూటీ తహసీల్దారు మాజీ ఎమ్మెల్యేకి అనుకూలంగా వ్యవహరించి రికార్డ్స్ ఆర్‌ఓఆర్, ఆర్ఎస్ఆర్, ఆన్‌లైన్ సైతం తారుమారు చేసి బినామీ పేర్ల మీద తప్పుడు రికార్డులు సృష్టించి గ్రీన్ కో సంస్థ ద్వారా పరిహారం తీసుకున్నారని వారు ఫిర్యాదు చేశారు. స్పందించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ గ్రీన్‌కో సంస్థలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లింపు లో అవినీతికి పాల్పడిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అక్రమాలపై, ఆయనకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని, దీనిపై జిల్లా కలెక్టర్ తో సమగ్ర విచారణ నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

నూతన మెడికల్ కళాశాలలో సౌకర్యాలు మెరుగుపరుస్తాం

విశాలాంధ్ర - నంద్యాల: పట్టణంలో నూతనంగా నిర్మితమైన మెడికల్ కాలేజీలో విద్యను అభ్యసించే ఎంబీబీఎస్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కోర్స్‌కు అవసరమయ్యే వరకు అన్ని పరికరాలు అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. శుక్రవారం మెడికల్ కళాశాల ఆవరణలో నిర్వహించిన 75వ వన మహోత్సవ కార్యక్రమ అనంతరం నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాలను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారితో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ నూతనంగా నిర్మితమైన మెడికల్ కాలేజీలో విద్యనభ్యసించే ఎంబీబీఎస్ విద్యార్థులకు అనాటమీ, బయో కెమిస్ట్రీ, ఫిజియాలజీ ల్యాబ్‌లకు అవసరమయ్యే అన్ని పరికరాలు అందుబాటులోకి తెస్తామన్నారు. ఆర్‌వో ప్లాంట్, ఫర్నిచర్, ల్యాబ్ పరికరాలు, లెక్చరర్ గ్యాలరీ, హాస్టల్లో మౌలిక వసతుల కల్పన తదితర అంశా

లపై నివేదికలు ఇవ్వాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆనంద్ కుమార్‌ను మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఏపీఎంఎస్ఐడీసీ ఇంజినీర్ మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన సదుపాయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి, కలెక్టర్‌కు నివేదించారు.

అధికారులను సస్పెండ్ చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర - పాములపాడు : మండలంలోని వేంపెంట గ్రామంలో అతిసారా వ్యాధితో ప్రజలు అనారోగ్యాలకు గురై ఇబ్బందులకు గురవుతున్నారని, కలుషిత నీరు వల్లే అతిసారా ప్రబలిందని, నిర్లక్ష్యం వహించిన పంచాయతీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను తక్షణమే సస్పెండ్ చేసి మృతి చెందిన కుటుంబానికి ఎక్స్‌గ్రేసీయో చెల్లించాలని సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ విద్యా సాగర్ నిర్లక్ష్యం వల్లే గ్రామాల్లో అతిసారా ప్రభలుతుందన్నారు. గతంలో మద్దూర్, చాబోల్ గ్రామాల్లో ఇలాగే జరిగాయని, అయినా ఆర్‌డబ్ల్యూఎస్‌డీఈ విద్యాసాగర్ బాధ్యతగా వ్యవహరించడం లేదన్నారు. మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలన్నారు. తక్షణమే బాధ్యులైన పంచాయతీఅధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎంపీడీవో కార్యాలయన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

కంపు కంపుకు పరిష్కారం

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో దెబ్బతిన్న సెప్టిక్ ట్యాంక్ గుంతకు మరమ్మతులు చేపట్టి పూడ్చారు. ఈ నెల 12న 'మండల పరిషత్ కార్యాలయంలో కంపు, కంపు' అని విశాలాంధ్ర దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు ఎట్టకేలకు స్పందించారు. సెప్టిక్ ట్యాంక్ దెబ్బ తినడంతో కార్యాలయం ఆవరణలోకి రాగానే దుర్వాసన వెదజల్లుతుండడంతో కార్యాలయ సిబ్బంది సమస్యలను విన్నవించుకునేందుకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. అధికారులు మరమ్మత్తులు చేపట్టడంతో సమస్యకు పరిష్కారం లభించింది. దీంతో కార్యాలయ సిబ్బంది, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి ముస్తాక్ అహ్మద్ అన్నారు. పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. పదో తరగతి చదివే విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి జూన్, జూలై, ఆగష్టు నెలలకు సంబంధించిన పాఠశాల పాఠ్యపుస్తకాలను జిల్లా అధికారి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పదో తరగతిలో మంచి మార్కులు సాధించి తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎం.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా త్యాగరాజస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ కాలనీలో త్యాగరాజ సమేత కోదండ రామస్వామి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట ను అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు. వేద పండితులు ఆలూరు రాఘవేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పండితులు సుదర్శన, పవమాన, శ్రీరామరక్ష హెూమములు పాటు శిఖర కలశ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, గణపతి సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామీ విగ్రహ ప్రతిష్ట గావించారు. అశేష భక్తుల రాకతో ఆధ్యాత్మిక శోభ వెల్లువిరిసింది. నూతన ఆలయం నందు స్వామివారి ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొన్నారు. కొలిమిగుండ్ల, నాయినిపల్లి, పెట్నికోట, కల్వటాల, మీర్జాపురం నందిపాడు, ఇటిక్యాల తదితర గ్రామాల ప్రజలు ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం గావించారు. 104

మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత సమిష్టిగా తీసుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల: ప్రతి ఒకరు మొక్కలు నాటి, సంరక్షణ బాధ్యతలను సమిష్టిగా తీసుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పిలుపునిచ్చారు. శుక్రవారం నూనేపల్లెలోని నూతనంగా నిర్మించిన మెడికల్ కాలేజీ ఆవరణలో నిర్వహించిన 75వ వన మహోత్సవ వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్ట్ అధికారులు రామకృష్ణ, బీఎస్ఎస్ మూర్తి, అటవీ శాఖ డీడీ అనురాగ్ మీన, డీఎఫ్ఓ శివ శంకర్ రెడ్డి, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆనంద్ కుమార్, 21వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత సమిష్టిగా తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్ట్ అధికారులు రామకృష్ణ, బీఎస్ఎస్ మూర్తిలు మాట్లాడుతూ 1950 నుండి వన మహోత్సవం పేరిట మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి 33 శాతం అడవుల విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. గురురాజా, వెంకటేశ్వర, విజయనికేతన్ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన

సాంస్కృతిక నృత్యాలు, సుగాలి మెట్ట, ఎల్కే తాండ సుగాలీల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ 75వ వన మహోత్సవ కార్యక్రమంలో ఆర్డీవో మల్లికార్జున రెడ్డి, సబ్ డీఎఫ్‌వో, సూర్యచంద్రరాజు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు

- సామాజిక తనిఖీలో బయటపడ్డ వైనం
- రూ.5.86 లక్షల రికవరీకి ఆదేశం

విశాలాంధ్ర -అవుకు: మండలంలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో భారీ స్థాయిలో అవకతవకలు జరిగినట్లు సామాజిక తనిఖీలో బయటపడింది. మండల అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణంలో శుక్రవారం నిర్వహించిన సామాజిక బహిరంగ సభలో పిడి రామచంద్రారెడ్డి, ఏపీడీ బాలాజీ నాయక్ లు పాల్గొన్నారు. ఏప్రిల్ 1, 2023 నుండి మార్చి 31, 2024 వరకు జరిగిన ఉపాధి హామీ పనుల్లో సామాజిక తనిఖీని ఈ నెల 16వ తేదీ నుండి 28వ తేదీ వరకు నిర్వహించారు. మండలంలో 934 పనులకు 6 కోట్ల 34 లక్షల రూపాయలు ఖర్చు జరిగాయి. ఈ తనిఖీల్లో ఒక స్టేట్ రిసోర్స్ పర్సన్, 11 మంది డిస్ట్రిక్ రిసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు. ఈ తనిఖీలలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. వివిధ పనులలో జరిగిన అవకతవకల్లో రూ.5.86 లక్షలు రికవరీకి ఆదేశించారు. ముఖ్యంగా మండలంలోని కునుకుంట్ల, మన్నే నాయక తండా, కాశీపురం, చెన్నంపల్లి గ్రామాలలో పెద్ద మొత్తంలో అవకతవకలు జరిగినట్లు

అధికారులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ వెంకటరమణ, హౌసింగ్ ఏఈ కృష్ణారెడ్డి ఏపీవో విజయ్ గోపాల్, ఏపీఎం హనీఫా, వైస్ ఎంపీపీ రామప్ప, సర్పంచ్ మంద గురమ్మ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యత కలిగిన వారిగా విద్యార్థులను పెంచాలి

విశాలాంధ్ర - డోన్ రూరల్: తల్లి దండ్రులు తమ పిల్లలను భాధ్యత కలిగిన వారిగా తీర్చి దిద్దాలని టౌన్ సీఐ ఇంతియాజ్ బాష తెలిపారు. ఏఐఎస్ఎఫ్, డోన్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జాస్మిన్ తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమవేశంలో సీఐ మాట్లాడారు. నేటి తరంలో విద్యార్థులు తాగుడు, డ్రగ్స్‌కు బానిసలుగా మారుతున్నారన్నారు. వాటి నుండి విద్యార్థులను ఎలా రక్షించాలనే అంశంపైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రముఖ డాక్టర్ దీపిక ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సూర్య ప్రతాప్, కళాశాల ప్రిన్సిపాల్ జాస్మిన్ మహిళా సమైక్య నాయకురాలు సేమిమ్ బేగం తదితరులు ప్రసంగించారు. దేశంలో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, చిన్న వయసులోనే మత్తు పదార్థాలకు అలవాటుపడి మానభంగాలు, ఆత్మహత్యలకు, హత్యలకు పాల్పడుతున్నారని, వాటి నుంచి విద్యార్థులను కాపాడుకుంటూ జాగ్రత్త వహించాలని, ఉపాధ్యాయుల పట్ల మహిళల పట్ల సత్ప్రవర్తతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మహిళ నాయకురాలు ఇర్ఫాన విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి

విశాలాంధ్ర - వెలుగోదు : మండలంలో శుక్రవారం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో అటవీ శాఖ అధికారులు జనసేన నాయకులు విద్యార్థులు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎంఏ ఖాన్ పాల్గొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది, కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనిజ, సైన్స్ టీచర్ నిత్యా, మాథ్స్ టీచర్ సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రతిభా అవార్డులకు ఎంపిక

విశాలాంధ్ర - రుద్రవరం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్షావలి జిల్లా క్రీడా ప్రతిభా అవార్డులకు ఎంపికయ్యారు. ఈ నెల 29 జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి పద్మావతి నగర్‌లోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు పంపిన మెమొంటోలు, శాలువాలు, ధ్రువపత్రాలను అందజేశారు. అవార్డులు అందుకున్న హెడ్మాస్టర్ సుబ్బరాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్షావలి మాట్లాడుతూ జిల్లాస్థాయి క్రీడా పోటీల కు 25 మంది విద్యార్థులు రెజ్లింగ్ హ్యాండ్ బాల్ బేస్ బాల్ ,సాఫ్ట్ బాల్, జూడో, అథ్లెటిక్స్, పోటీలకు ఎంపికయ్యారన్నారు. రాష్ట్రస్థాయిలో జూడో క్రీడలో రెండవ స్థానం నిలిచారన్నారు, జాతీయస్థాయిలో బేస్బాల్ పోటీలకు విద్యార్థి ఎంపికయ్యారన్నారు. దీంతో అధికారులు క్రీడ ప్రతిభ అవార్డులు అందజేశారన్నారు.

నాణ్యమైన ఆహారోత్పత్తులు పండించండి

విశాలాంధ్ర - వెలుగోదు: రైతులు పురుగు మందులు అవశేషాలు లేని నాణ్యమైన ఆహార ఉత్పత్తులను పండించాలని ఆత్మకూరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయ, ఏవోపవన్ కుమార్ తెలిపారు. శుక్రవారం గుంతకందాల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి సమక్షంలో ఏడీ ఆంజనేయ అధ్యక్షతన పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఏడీ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలన్నారు. ప్రతీ రైతు రసాయన ఎరువుల కంటే సేంద్రియ ఎరువులు వాడి పంటల ఖర్చు తగ్గించుకోవాలని సూచించారు. ఏవో పవన్ కుమార్ మాట్లాడుతూ సేంద్రియ ఎరువులు వాడితే పంట ఎక్కువ రోజులు నిల్వ ఉండడంతో పాటు పోషక పదార్థాలు అధికంగా ఉంటాయ న్నారు. కార్యక్రమంలో వ్యవసాశాఖ అధికారులతో పాటు రైతు సేవ కేంద్రం సిబ్బంది అప్సర అలీ రామకృష్ణ, వెంకట శివ, స్వర్ణ రూప, గుంతకందాల పొలంబడి రైతులు మధుసూదన్ రెడ్డి, సుదర్శన, సుందరం, మల్లికార్జున పలువురు పాల్గొన్నారు.

వన మహోత్సవం కార్యక్రమం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్: పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గిష్ణు నాగ్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి బాయి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆఫీసర్ సాయి బాబా ముఖ్యఅతిథిగా వన మహోత్సవం కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన వన మహోత్సవం కార్యక్రమం సందర్భంగా డీఎఫ్‌వో సాయిబాబా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మొక్కలు భవిష్యత్తులో వాటి ఉపయోగాల గురించి హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణను పరిరక్షించాలని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి బాయి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈహరిత యజ్ఞంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో సాయి బాబా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పట్టాభి, కళాశాల ప్రిన్సిపాల్ గిష్ణు నాగ్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి బాయి, ఎన్సీసీ కో-ఆర్డినేటర్ గోనెకృష్ణ, కళాశాల అధ్యాపకులు విద్యాసాగర్, ఫారెస్ట్ అధికారులు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పొదుపు నాయకురాళ్లతో సమావేశం

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: మండల కేంద్రంలోని శ్రీశక్తి భవన్ నందు ఆయా గ్రామాల గ్రామైక్య మహిళా నాయకురాళ్లు, వీవోఏలతో ఏపీఎం తిరుపాల్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి మహిళ పొదుపు సంఘంలో సభ్యులుగా ఉండేలా కృషి చేయాలన్నారు. పొదుపు గ్రూప్ మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించేలా చూడాలన్నారు. మహిళలు స్వయం శక్తితో ఎదిగేందుకు పొదుపు గ్రూపులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మండలంలో ఆయా గ్రామాల్లో తొలగించిన పదిమంది వీవోఏల స్థానంలో కొత్తవారిని నియమించినట్లు తెలిపారు. సమావేశంలో మండల పొదుపు సంఘాల కార్యదర్శి లక్ష్మీ నారాయణమ్మ, సీసీలు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - నందికొట్కూరు: పట్టణంలోని శ్రీనవనంది పాఠశాలల్లో ఆరో తరగతి చదువుతున్న సాయి నిక్షిత్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ బి.శ్రీధర్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ సెప్టెంబర్ 12, 13, 14 తేదీల్లో మహారాష్ట్ర రాష్ట్రంలో నాదెండులో జరుగు జంప్ రోప్ క్రీడాల జాతీయస్థాయి పోటీల్లో నవనంది స్కూల్ విద్యార్థి ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది నర్సప్ప, కోఆర్డినేటర్ జిన్నా, పీఈటీ సుబ్బన్న, ఏసేపు, రాఘవేంద్ర, దివాకర్ విద్యార్థికి అభినందనలు తెలిపారు.

పాఠశాలలను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

విశాలాంధ్ర - గడివేముల: జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం గడివేములోను స్పెషల్ ఆఫీసర్ డీడీ మైన్స్ అధికారి రామచంద్ర స్థానిక తహసీల్దార్ టీబీఎస్ విద్యాసాగర్, ఎంపీడీవో శ్రీనివాసులతో కలిసి మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాల, బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. మోడల్ స్కూల్ కేజీబీవీ పాఠశాలలలో వాటర్ ట్యాంక్ క్లీనింగ్, డ్రైనేజీ, ల్యాండ్ లెవలింగ్ పనులపై సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు. పాఠశాలల వద్ద కాంపౌండ్ వాల్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తగిన మౌలిక వసతులను కల్పించాలని సూచించారు. అనంతరం బీసీ బాలుర వసతి గృహం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బాత్రూం మరమ్మతులు పనులు చేయించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ గురునాథం వీఆర్‌వోలు సామన్న, ప్రసాద్ నాయుడు, ఖాజా హుస్సేన్ ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.22.5 లక్షలతో గ్రంథాలయ నిర్మాణం

విశాలాంధ్ర-చాగలమర్రి : పట్టణంలో రూ.22.5లక్షలతో గ్రంథాలయ నిర్మాణం చేపడుతున్నట్లు ఏపీఈడబ్ల్యూ ఐడీసీ ఏఈ హరీష్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమీపంలో శుక్రవారం గ్రంథాలయ నిర్మాణానికి మార్కింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.22.5లక్షలతో గ్రంథాలయం నిర్మిస్తున్నామని, త్వరితగతిన నిర్మించి పాఠకులకు అందుబాటులోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రామచంద్రుడు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి, గుండె వైద్య శిబిరాలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని నాగేష్ కాంప్లెక్స్‌లో వచ్చే నెల ఒకటో తేదీ, ఆదివారం నిర్వహించే ఉచిత కంటి, గుండె వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఖండే బ్రదర్స్ శ్యాంసుందర్ లాల్, ఆనంద్ గురూజీలు పిలుపునిచ్చారు. ఉదయానంద హాస్పిటల్ వారి డాక్టర్ల బృందం కంటి వైద్య శిబిరంలో వైద్య సేవలు అందిస్తారని, కంటి శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి రెండు రోజుల్లో శుక్ల ఆపరేషన్లు సైతం ఉచితంగా చేయడం జరుగుతుందని వారు తెలిపారు. అదే రోజు నాగేష్ కాంప్లెక్స్‌లో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. శాంతిరాం వైద్యశాల నుండి ప్రముఖ గుండె వైద్య నిపుణులు వైద్య సేవలు అందించి, 1300 విలువచేసే బీఎంఐ పరీక్షలను ఉచితంగా చేస్తారని తెలిపారు. ఈ ఉచిత వైద్య సేవలను శిరివెళ్ల, సమీప గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఖండే బ్రదర్స్ పిలుపునిచ్చారు.

బర్డ్స్‌లో ఘనంగా వనమహోత్సవం

విశాలాంధ్ర - చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలోని బర్డ్స్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్డ్స్ డైరెక్టర్ పాల్ రాజరావు ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాల్ రాజరావు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. హెచ్ఎం సింధూర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 3న మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - నంద్యాల : నిరుద్యోగ యువతీ, యువకుల ఉద్యోగాలు పొందేందుకు వీలుగా సెప్టెంబర్ 3న మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ తెలిపారు. నంద్యాల నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సెప్టెంబర్ 3న మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని నంద్యాల నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని ఫిరోజ్ తెలిపారు. ఈ మేరకు ఫిరోజ్ చేతుల మీదుగా మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ నైపుణ్యాభివృద్ధి శాఖ జిల్లా అధికారులు ప్రతాప్ రెడ్డి, సుబ్బన్న, దూదేకుల హుస్సేన్ పాల్గొన్నారు.

నేడే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల: ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్‌లను శనివారం ఇంటింటికి తిరిగి పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి జిల్లాలోని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ జూమ్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి పెన్షన్ల పంపిణీపై దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబరు ఒకటో తేదీ, ఆదివారం సెలవు కావడంతో నేడు ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

పేదలు నివాస స్థలాలుగా ఏర్పరచుకున్న ప్రభుత్వ భూములకు ఇళ్ల పట్టాలివ్వాలి

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లాలో ప్రభుత్వ భూములలో నిరుపేదలు నివాస స్థలాలగా ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ భూములకు ఇళ్ల పట్టాలివ్వాలని, వైసీపీ ప్రభుత్వ హయాంలో నాయకులు ప్రభుత్వ భూములను అక్రమ పద్ధతిలో ఆక్రమించిన ప్రభుత్వ భూములను అధికారులు స్వాధీనం చేసుకుని, నిరుపేదలకు ఇండ్ల స్థలాలుగా ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కామ్రేడ్ కె.రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావులు కోరారు. జిల్లాలో పేదలు నివాస స్థలాలుగా ఉన్న భూముల వివరాలు, వైసీపీ నాయకులు ఆక్రమించి ప్రజలకు లబ్ధిదారులకు ఇబ్బంది కలిగిస్తున్న భూముల వివరాలను రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎస్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడులు మాట్లాడుతూ డోన్ పట్టణం రుద్రాక్ష గుట్టలో పేదలకు ఇంటి స్థలాలకై సీపీఐ ఆధ్వర్యంలో భూపోరాటాలు నిర్వహించి, లబ్ధిదారులకు పట్టాలివ్వాలని గత ప్రభుత్వాలకు విన్నవించి దశాబ్దాలు గడుస్తున్నా చలనం లేదన్నారు. గత ప్రభుత్వ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మీకు ఇంటి స్థలాలు, పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి మోసం చేశాడన్నారు. టీడీపీ ప్రభుత్వం డోన్ పట్టణం రుద్రాక్ష గుట్టలో గృహాలు ఏర్పాటు చేసుకుని

నష్టపోయిన ప్రజలకు ఇళ్ల స్థలాలిచ్చి పేరంటాలమ్మ గుడి దగ్గర ఉన్న ప్రభుత్వ భూమిలో నిరుపేదలు నివాస స్థలాలు ఏర్పాటు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నా రన్నారు. పాములపాడు మండలంలోని భానుకచెర్ల గ్రామంలో 30 ఏళ్లుగా 200 మంది లబ్ధిదారు లు పూరి గుడిసెలు వేసుకొని నివాసాలు ఏర్పాటు చేసుకుం టే గత ప్రభుత్వంలో భూములకు ఏ మాత్రం సంబం ధంలేని హైదరాబాదులో ఉన్న వ్యక్తి ఆ భూమిని అవినీతి అధికారులతో చేతులు కలిపి తన పేరు మీద ఆన్లైన్ చేయించుకోవడం దుర్మార్గమన్నారు. నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ దగ్గరే ఉన్నా సర్వేనెంబర్ 703 కాలువ పురంబోకు భూములో పేదలు గుడిసెలు వేసుకున్నారని, వాటికి ఇంటి పట్టాలు ఇవ్వాలని, ఆళ్లగడ్డ తాలూకా రుద్రవరం మండలానికి చెందిన వడ్డే సుబ్బరాయుడు భూమిని వైసీపీ నాయకుడు ఆక్రమించుకొని, అధికారులతో కుమ్మక్కై తన పేరు మీద ఆన్‌లైన్ చేయించుకున్నారన్నారు. బనగానపల్లె పట్టణం ఎస్ఆర్బిసి ప్రభుత్వ భూములలో లబ్ధిదారులు గుడిసెలు వేసుకుని నివాస స్థలాలు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తుంటే బనగానపల్లె వైసీపీ మాజీ శాసనసభ్యుడు రామిరెడ్డి వాళ్ళను భయభ్రాంతులకు గురిచేసి తన అనుచరులకు ఇచ్చేందుకు కుట్ర చేస్తున్నారని, వీటిపై రెవిన్యూ అధికారులు సమగ్ర విచారణ చేసి అరులైన లబ్ధిదారులకు, ఇండ్ల స్థలాలు, ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, గత ప్రభుత్వ హయాంలో ఇబ్బందులకు గురైన వారికి రెవిన్యూ అధికారులు పరిశీలన చేసి తగిన న్యాయం చేయాలని వారు కోరారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 31, ఆగస్టు 2024

మండలానికి జలాశయాలు ఏర్పాటు చేయాలి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నభి రసూల్

విశాలాంధ్ర-తుగ్గలి: తుగ్గలి మండలం చాలా వెనుకబడిన మండలమని ఈ మండలం అనంతపురం జిల్లాకి ఆనుకొని ఉందని అనంతపురం జిల్లాలో ఏ వాతావరణ అయితే ఉంటుందో అదే వాతావరణం ఇక్కడ ఉంటుందని నిత్యం కరువు కాటకాలకు నిలయమై ఇక్కడ రైతులు వ్యవసాయ కూలీలు సాగు చేయ లేక నిత్యం వలసలు వెళ్తున్నారని వేసిన పంటలు చేతికి రాక అప్పులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నభిరసూల్ తుగ్గలి మండలం సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ జిల్లా సమితి సభ్యులు వి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నభిరసూల్ మాట్లాడుతూ మండలంలో ఏటువంటి నీటి సౌకర్యం లేదని దాదాపు 12 చెరువులు ఉన్నా వాటి కింద సాగుబడి లేదని హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులకు నీళ్లు మళ్లించే కార్యక్రమంలో భాగంగా చెరువుల్లోకి నీరు వచ్చిన చెరువు కింద ఆ యకట్టు పెద్దగా లేదని అందుకని రాంపల్లి చెరువును అదేవిధంగా జొన్నగిరి చెరువును మినీ రిజర్వాయర్లుగా మారిస్తే ఈ రెండు చెరువుల కింద దాదాపు పదివేల ఎకరాలకు నీరు పారే అవకాశం ఉందని అన్నారు. రాంపల్లి నుంచి దిగివ చింతల కొండ రామలింగాయపల్లి కె.పి గుడిసెలు చెన్నంపల్లి పొగడిరాయి కొత్తూరు కదమకుంట్ల వరకు తిరిగి రాంపల్లి కుడికాలువ నుంచి ఎద్దులదొడ్డి కోతి కొండ మామిళ్ళకుంట తుగ్గలి కి చేరుతాయన్నారు. జొన్నగిరి చెరువును మినీ రిజర్వాయర్ గా మారిస్తే బొల్లవానిపల్లి ఉప్పర్లపల్లి ఎర్రగుడి ఎర్రగుడి తండాలు కుడి కాలవ నుండి మదనంతపురం రాంపురం ములకల పెంట దాకా ఈ నీరును మాలించొచ్చని అందుకని ఈ రెండు చెరువులను మినీ రిజర్వాయర్ గా మారిస్తే శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టొచ్చని ఈ రెండు చెరువుల కింద భూసేకరణ అవసరం లేకుండానే రెండు మీటర్ల లోతుగా తవ్వితే ఇక్కడ నేర లేపుకునే అవకాశం ఉందని ఎక్కడా భూమి కొనాల్సిన అవసరం లేదని పంపింగ్ ద్వారా నేరు మళ్ళించొచ్చని తెలియజేశారు అందుకని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ వీటిని పరిశీలించి తుగ్గలి మండల రైతులను వ్యవసాయ కూలీలను ఆదుకోవడానికి చర్యలు చేపట్టాలని ఈరోజు జొన్నగిరిలో రైతుల దగ్గర రచ్చబండ కార్యక్రమంలో తెలిపారు. రేపు ముఖ్యమంత్రి పత్తికొండకు వస్తున్న సందర్భంగా ఈ విషయాన్ని శాసన సభ్యులు శ్యాం కుమార్ అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని రైతుల తరపున సీపీఐ కమిటీ కోరారు.

ప్రిన్సిపాల్ ఉమా కుమారిని సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాకుమారిని సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు చెప్పుకునేందుకు ప్రిన్సిపాల్ దగ్గరకు విద్యార్థినీలు, సిబ్బంది వెళితే వారి పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారని..సమస్యలు పరిష్కరించాల్సిన అధికారి..నన్నే ప్రశ్నిస్తారా నేనంటే భయం లేదా అంటూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. జిల్లా అధికారులు ప్రిన్సిపాల్ ఉమా కుమారి తీరు పై విచారణ చేపట్టి ఆమెను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

రైతు కోరికల దినోత్సవంను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: సెప్టెంబర్ 1న జరగబోయే రైతు కోరికల దినోత్సవం ను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పెద్ద ఈరన్న, గౌరవాధ్యక్షులు ఎం.కారన్న పిలుపునిచ్చారు. శుక్రవారం చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. రైతులు పంట పెట్టుబడికి బ్యాంకుల్లో తీసుకున్న అన్నిరకాల రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వేదవతి, గుండ్రేవుల, రాజోలి బండ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ ప్రధాన కాలువ ద్వారా 106 చెరువులకు నీళ్లు నింపాలన్నారు. ఎడమ కాలువ పనులను పూర్తి చేసినట్లయితే పదివేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రబి సీజన్ లో పంటలు సాగు చేసుకునేందుకు విత్తనాలు, ఎరువులు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు కోరికల దినోత్సవం లో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈసమావేశంలో రైతు సంఘం నాయకులు వెంకట రామిరెడ్డి, శ్రీనివాసులు, నాగిరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

కల్తీ దుకాణం ను మూసివేయాలి

విశాలాంధ్ర-కోసిగి : మండల పరిధిలోని వందగల్లులో కల్తీ కల్లు విక్రయిస్తున్న యజమానిపై చర్యలు తీసుకొని కళ్ళు దుకాణం వెంటనే మూసివేయాలని ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి ఎం.రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బు సంపాదనే ధ్యేయంగా వయసుతో సంబంధం లేకుండా చిన్నపిల్లలకు సైతం కల్తీకల్లును అమ్ముతున్నారన్నారు. పేరుకు చెట్టు కల్లు అని చెప్పి రసాయనాలతో కూడిన కల్తీకల్లును అమ్ముతూ ప్రజా జీవితాలను బుగ్గిపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోసిగి నుండి 6,7,8 తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రతి సాయంత్రం . ఆదివారం రోజున కల్లుపెంటను ఆశ్రయిస్తున్నారని, పిల్లలకు కూడా కల్లు అమ్ముతున్న వారిని అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా ఉండడం చాలా బాధాకరమన్నారు. వెంటనే అధికారులు విద్యార్థులకు నిలయంగా మారిన కల్లుపెంట, వాటిని నడుపుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 18 సంవత్సరాలు పైబడిన వారికి మాత్రమే కల్లును అమ్మాల్సింది పోయి చిన్నపిల్లలకు కూడా అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మల్లికార్జున, నవీన్ కుమార్, వీరేష్, నాగరాజు, సుందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటరీకరణకు దరఖాస్తులు అందజేయాలి

విశాలాంధ్ర-చిప్పగిరి: బెల్డోన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో కంప్యూటర్ కరుణకై సొసైటీలో సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్క ఖాతాదారుడు జిరాక్స్ కాపీలను అందజేయాలని బెల్డోన సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి హరికృష్ణ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన చిప్పగిరిలోని బెల్డోన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బెల్డోన సొసైటీ బ్యాంకు నందు ఖాతాదారుల రికార్డులను కంప్యూటరీకరణ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క ఖాతాదారుడు ఆధార్ కార్డు, పాన్‌కార్డు,బ్యాంకు పాసుపుస్తకం జిరాక్స్ కాపీలతో పాటు 4 స్టాంపు సైజు పాసుఫోటోలు సొసైటీ బ్యాంక్ సిబ్బందికి అందజేయాలన్నారు. కనుక సొసైటీ బ్యాంకు ఖాతాదారులుపై తెలిపిన జిరాక్స్ కాపీలను వెంటనే అందించాలన్నారు.

రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు క్రీడాకారులు ఎంపిక

విశాలాంధ్ర-కల్లూరు: రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు ఎస్‌జె అకాడమీ క్రీడాకారులు ఎంపికైన అభ్యర్థులను ఎమ్మెల్యే అభినందించారు. శుక్రవారం నగరంలోని ఎమ్మెల్యే స్వగృహంలో క్రీడాకారులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల నంద్యాల జిల్లాలోని పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి టైక్వాండో పోటీల్లో ఎస్ జె టైక్వాండో అకాడమీ క్రీడాకారులు ఇబ్రహీం, సురేంద్ర తిరుపతిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈపోటీలో జిల్లాకు పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలన్నారు. జాతీయస్థాయిలో ప్రతిభ చాటాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత, నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎం.రాజశేఖర్, ఎస్‌జె టైక్వాండో అకాడమీ వ్యవస్థాపకులు నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కె .పార్వతమ్మ , క్రీడా కారులని అభినందించారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి-సీఐ తబ్రేజ్

విశాలాంధ్ర-కోడుమూరు : సెప్టెంబర్ 7వ తేదీ నుంచి వినాయక చవితి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజుల పాటు నిర్వహించుకునే గణేష్ ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని కోడుమూరు సీఐ తబ్రేజ్ గణేష్ మండపాల నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని స్థానిక శ్రీ తుల్జా భవాని ఆలయంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కట్టెల డిపో శ్రీనివాసులు,నర్రా నాగేశ్వరరావు, ఈశ్వర రెడ్డి,నటరాజ్,ప్రతాపరెడ్డి,కిరణ్ తదితరుల ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయా వీధులలో ఏర్పాటు చేసే గణేష్ మండపాల నిర్వాహకులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కోడుమూరు సిఐ తబ్రేజ్,ఎస్సై ఏపీ శ్రీనివాసులు,శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎద్దుల మహేశ్వరరెడ్డి, తుల్జా భవాని ఆలయ కమిటీ అధ్యక్షుడు సాక్రె వీరన్న తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కమిటీ నిర్వాహకులను కోరారు. ముఖ్యంగా 9వ తేదీన నిర్వహించే నిమజ్జన ఉత్సవం రోజున గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ సిబ్బందికి సహకరించి,నిమజ్జనోత్సవాన్ని ఘనంగా జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండపాల నిర్వాహకులు వీరశైవ లింగాయతి సంక్షేమ సంఘం సభ్యులు శెట్టి వీరప్ప,ఎస్ జి సతీష్,దామోదర్, ధనుంజు,శ్రీనివాసులు,రాఘవేంద్ర, రాంప్రసాద్,వీరన్న,కావనితిన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఫీజుల వసూలుపై సమగ్ర విచారణ జరిపించాలి

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వైద్యశాల ఎదుట ధర్నా

కిమ్స్ వైద్యుల నిర్లక్ష్యంతోనే మరణాలు

విశాలాంధ్ర-బ్యూరో కర్నూలు: స్థానిక జోహరాపురం సమీపంలోని కిమ్స్ వైద్యశాల వైద్యుల నిర్లక్ష్యంతోనే మరణాలు జరుగుతునాయనీ, ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నప్పటికీ బాధితుల నుండి లక్షలకు లక్షలు వసూలు చేస్తున్న ఫీజుల దోపిడీపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి నగర అధ్యక్షులు బాబయ్య అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లాఅధ్యక్షులు కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్నలు మాట్లాడుతూ కావేరి అనే బాలికను డెంగ్యూ జ్వరంతో వైద్యం కోసం కిమ్స్ వైద్యశాలలో చేరగా ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నప్పటికీ తల్లిదండ్రుల ద్వారా రూ.4 లక్షలు వసూలు చేశారని.. చివరికి మూడు రోజుల చికిత్సల తర్వాత కావేరి మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పచెప్పారన్నారు. దీనిపైన ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చామని పత్రికా ప్రకటనలు ఇస్తున్నారే తప్పా..కిమ్స్ వైద్యశాలలో జరుగుతున్న అవినీతి అక్రమాలు, ఫీజుల దోపిడీపై పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు మండిపడ్డారు. కావేరి అనే బాలిక మృతి చెందడంతోనే రూ.4లక్షల ఉదంతం బయటకు వచ్చిందన్నారు. అయితే కిమ్స్‌లో ప్రతినిత్యం ఎన్టీఆర్ హెల్త్ కార్డు కింద వైద్య సేవలు చేసినప్పటికీ రోగిస్థాయిని బట్టి రూ.లక్ష మొదలుకొని రూ.10 లక్షల వరకు వసూలు చేసిన ఉదంతాలు కోకోల్లలుగా ఉన్నాయని ఆరోపించారు. గతనెలలో ఇదే హాస్పిటల్లో నందికొట్కూరు నియోజకవర్గానికి చెందిన మరొక మహిళకి గుండె ఆపరేషన్ కోసం ఆరోగ్యశ్రీ కింద అడ్మిన్ అయినప్పటికీ ఆరోగ్యశ్రీ అనుమతి అయ్యేలోపు ఆలస్యం అవుతుందని ఆ లోగా ప్రాణాలు పోవచ్చని భయం కల్పించి మొదట రోగి బంధువులతో రూ.5లక్షల ఒప్పందం కుదుర్చుకొని తీరా ఆపరేషన్ థియేటర్లోకి వెళ్లాక రోగి పరిస్థితి మరింత తీవ్రంగా ఉందని ఎక్కువ రోజులు ఐసీయూలో ఉండాల్సి వస్తుందని..అందుకు రూ.15 లక్షలు ఖర్చు అవుతుందని లేదంటే ఆమె బతకడం కష్టమని వారిని భయభ్రాంతులకు గురిచేసి చివరికి వారి నుండి రూ.8 లక్షలు వసూలు చేసిన సంఘటనే ఇందుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. ఇలాంటి వాటిపైన ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కానీ ఎందుకు స్పందించలేకపోతున్నారని వారు సూటిగా ప్రశ్నించారు. కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం రోగులకుకిచ్చే బిల్లులు జిరాక్స్, కానీ సెల్లులో ఫోటోలు గాని తీసుకుంటే రోగులను బయటికి పంపించే సంగతులు కూడా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసంఘటనలు చూస్తుంటే కిమ్స్ హాస్పిటల్ వైద్య సేవల కోసం కాకుండా డబ్బులు సంపాదన కోసమే ఏర్పాటు చేశారని విమర్శలు గుప్పుమంటున్నాయి. కిమ్స్ హాస్పిటల్ వసూలు చేస్తున్న బిల్లులపై ఇప్పటికే డిఎంహెచ్‌వో దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇప్పటికైనా జిల్లావైద్య ఆరోగ్యశాఖాధికారి స్పందించి కిమ్స్ హాస్పిటల్ గుర్తింపు రద్దు చేయడంతో పాటు కావేరి మృతికి కారణమైన డాక్టర్ సర్టిఫికెట్ రద్దు చేయడంతో పాటు అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసి మరొక ప్రాణం బలికాకుండా కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాఅధికారుల స్పందించకపోతే ఈబిల్లులు తీసుకొని ఆరోగ్య శాఖ మంత్రి, ముఖ్యమంత్రుల దృష్టికి తీసుకెళ్లి కిమ్స్ హాస్పిటల్‌పై చర్యలు తీసుకునే వరకు ఏఐవైఎఫ్ గా ఉద్యమిస్తామని వారి హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు చంటి, మధు, శ్రీనివాసులు, శివాజీ, శ్రీకాంత్, ప్రభాకర్, నాగేశ్వరరావు, హుస్సేన్ భాష, రాము, రాజశేఖర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'కంది'పోయిన పంట-దిక్కు తోచని స్థితిలో అన్నదాత

విశాలాంధ్ర-చిప్పగిరి: గంపెడు ఆశతో పగలనక రేయనక కుటుంబమంతా కష్టించి..ఉన్న కాస్త పొలంలో కందిపంట సాగు చేస్తే అధిక వర్షాలతో కంది పంట కుళ్ళి పోవడంతో అన్నదాత దిక్కుతోచని స్థితిలో ఉండి పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని నంచర్లలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి గ్రామంలో కంది పంట ఎక్కువ సాగు చేయడం జరిగింది. మండలంలోని 16 గ్రామాల్లో గాను ఒక్క నంచర్ల గ్రామంలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి దాదాపు 1500 ఎకరాలలో కంది పంట సాగు చేయడం జరిగిందని అయితే గత 15 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అధిక తేమను తట్టుకోలేక సాగు చేసిన కంది పంట దాదాపు నాలుగు వందల ఎకరాలలో కంది పంట పూర్తిగా నాశనమైపోయిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తూ దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఎర్ర నేలలో సాగు చేసిన పంటలు నాశనం అయిపోతే మరి ఏ పంట సాగు చేయాలని అయోమయ పరిస్థితిలో అన్నదాతలు నాశనమైన పంటను చూస్తూ అప్పులు చేసి పొలంలో పంటలు సాగు చేస్తే ఇలా వర్షం రూపంలో రైతన్నల జీవితాలు నాశనమైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నత అధికారులు అన్నదాతలను దృష్టిలో ఉంచుకొని పంట నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారము అందించి రైతుల కుటుంబాలను ఆదుకోవాలని అధికారులకు రైతన్నలు విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యుత్తు మీటర్ రీడర్లకు ఎస్క్రో ఖాతా ద్వారా జీతాలు చెల్లించాలి-ఏఐటీయూసీ

విశాలాంధ్ర-బళ్లారి చౌరస్తా : విద్యుత్తు సంస్థలు పనిచేస్తున్న మీటర్ రీడర్లకు ఎస్క్రోఖాతా ద్వారా జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విద్యుత్తుకార్యాలయంలో శుక్రవారం ఎస్‌వో రాఘవులును కలిసి వినతి పత్రం అందచేశారు. శుక్రవారం ఏఐటీయూసీ జిల్లాప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప, నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, విద్యుత్తు మీటర్ రిడర్స్ పనిచేస్తున్న కార్మికులు రాజు, కర్నూలు నగర అధ్యక్ష కార్యదర్శులు లతీఫ్, శ్రీరాములు,రాముడు,షఫీ, హమీద్, హుస్సేన్ పీరా, అయ్యస్వామిలు కలిశారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప మాట్లాడుతూ విద్యుత్తు సంస్థను నమ్ముకుని గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న మీటర్ రీడర్లకు సెప్టెంబర్ 2024 నుండి మీటర్ రీడర్లకు ఎస్క్రో అకౌంట్ ద్వారా జీవితాలు చెల్లించాలని మెమో నెంబర్. సిజిఎం /జిఎం/ఏ ఏవో /జీఏవో-ఎల్టీఐఐ /ఎస్ఏ/డి 770,24, తేదీ 19న వారి ఉత్తర్వులు అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి జారీ చేశారన్నారు. తక్షణమే అమలయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష ,కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న లు డిమాండ్ చేశారు. శుక్రవారం చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో పత్తికొండ నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని, ఈ ప్రాంత రైతులు టమోటా పంటను ఎక్కువగా సాగు చేస్తారని, పంట చేతికి వచ్చే సమయానికి గిట్టుబాటు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. పత్తికొండలో లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే స్కావెంజర్స్ కు పెండింగ్ లో ఉన్న వేతనాలను విడుదల చేయాలన్నారు. పత్తికొండ నియోజకవర్గానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు మాదన్న, గుండు భాష, రాజప్ప పాల్గొన్నారు.

పరీక్షలు జరుగుతున్నాయి కుదరదంటున్న విద్యుత్-శాఖ

విశాలాంధ్ర-కౌతాళం రూరల్ : విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి ఎల్సీ ఇవ్వడం జరగదు. సాయంత్రము వరకు ఆగల్సిందే అంటూ కరాకండిగా చెబుతున్నారు విద్యుత్ శాఖ అధికారులు. మండల కేంద్రమైన కౌతాళంలో మెయిన్ రోడ్డులో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సుమారు 5 గంటలసేపు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సంబంధిత అధికారులకు లైన్మెన్, ఏఈ లకు సంప్రదించిన ఫలితం లేకపోయింది. అధికారుల మధ్య పొంతన లేని సమాధానాలు తప్ప సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్య లేకపోయింది. ట్రాన్స్ఫారంలో సమస్యలు నెలకొందని అందుకోసం గ్రామం మొత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయాల్సి అయితే అయితే విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయని అందువలన విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరగదని పరీక్షల అనంతరమే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరా పునరుద్ధస్తామని లైన్మెన్ అన్నారు. ఏఈ నర్సన్న మాట్లాడుతూ కింది సిబ్బందితో మాట్లాడి త్వరలోనే విద్యుత్ సరఫరా కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కాగా విద్యార్థులకు పరీక్షలు ఎక్కడ జరుగుతున్నాయో అధికారులకు సమాచారమే లేదు. ఒకసారి కళాశాలలో జరుగుతున్నాయని మరోసారి ఉన్నత పాఠశాలలో పరీక్షలు జరుగుతున్నాయని తికమక సమాధానాలు చెప్పడం విద్యుత్ అధికారులకు చెల్లిందని ప్రజలు వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ ఈ ప్రజల ప్రజలకు అందుబాటులో రారని, ఉండాలని విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల జీవన ఆధారం దుకాణాలు వ్యాపారస్తులు ముఖ్యంగా వడ్ల నూర్పిడి యంత్రం, వెల్డింగ్ దుకాణాలు తదితర వ్యాపారస్తులు విద్యుత్ సరఫరా పై ఆధారపడి జీవిస్తున్నారు అయితే గంటల తరబడి విద్యుత్ అంతరాయం ఏర్పడితే తమ వ్యాపారం దెబ్బతింటుందని వాపోతున్నారు ఏది ఏమైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యల పై తగు చర్యలు తీసుకొని ప్రజలకు వ్యాపారస్తులకు అండగా నిలవాలని కోరుతున్నారు.

ఇండస్ట్రియల్ హబ్‌కు కేంద్రం ఆమోదం శుభ పరిణామం-ఎమ్మెల్యే గౌరు చరిత

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: కూటమి ప్రభుత్వానికి ప్రజలు అధికారమివ్వడం జరిగిందని చంద్రబాబు నాయుడు కూడా రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే పాత్రికేయులతో మాట్లాడుతూ ఓర్వకల్లు ను పారిశ్రామికంగా, స్మార్ట్‌సిటీగా ఏర్పాటు చేయాలని అడుగులుముందుకు వేయడం జరిగిందని.. కేంద్రంలో ప్రధానిగా నరేంద్రమోడీ , చంద్ర బాబు ముఖ్యమంత్రి కావడంతో సాధ్యమైందన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా చంద్రబాబు రాష్ట్రాన్ని పారిశ్రామిక స్మార్ట్ సిటీగా రూపుదిద్దడానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఓర్వకల్లును ఇండస్ట్రియల్ హబ్‌గా చేసి ఇక్కడ ఎంతో మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. వ్యవసాయానికి ఆమోద యోగ్యం కానీ 33 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా గుర్తించడం జరిగిందన్నారు. గతంలో ఓర్వకల్లు సోలార్ పవర్‌పార్క్ , విమానాశ్రయం, జయ రాజు ఉక్కు పరిశ్రమ, డీఆర్‌డీవో పరిశ్రమలు తీసుకొచ్చారన్నారు. ఓర్వకల్లులో 2,600 ఎకరాలను రూ.2,800కోట్లతో బడ్జెట్ కూడా విడుదల చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రత్యక్షంగానే 45 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరికే అవకాశం ఉంది అంతేకాకుండా పరోక్షంగా కూడా లక్షల మందికి ఇక్కడ ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని సూచించారు.

గ్రామస్తుల ఇబ్బందులు చూడలేకనే సేవ

విశాలాంధ్ర-పెద్దకడబూరు: కంబలదిన్నెలోని నడిరోడ్డుపై పేరుకు పోయిన మట్టితో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు మాత్రం గ్రామంలో పేరుకుపోయిన మట్టిని తొలగించకుండా నిర్లక్ష్యం చేస్తూ పట్టీ పట్టనట్టుగా వ్యవహరిస్తు న్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. స్వచ్ఛందంగా తమ గ్రామం కోసం శుక్రవారం కుమ్మరి వెంకటేష్, అతని భార్య కలిసి రోడ్డుపై పేరుకు పోయిన మట్టిని తొలగించారు. గ్రామ అభివృద్ధి కోసం కష్టపడుతున్న భార్య, భర్తలను గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

కొనసాగుతున్న వరద ప్రవాహం

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : క్రిష్ణమ్మకు వరద ప్రవాహం కొనసాగుతుంది. ఎగువ నుండి బారీగా వచ్చి జలాశయానికి వచ్చి చేరుతుండటంతో జలాశయం నుండి 10 స్పిల్‌వే గేట్లు 10 అడుగుల మేరఎత్తి దిగువ సాగర్‌కు 2,79,370 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నుండి 24,000, ఎగువ జూరాల, సుంకేసుల నుండి జలాశయానికి 3,04,150 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో దిగువ పోతిరెడ్డి పాడుకు 30,000, హెచ్ఎన్ఎస్ఎస్‌కు 1688, ఏపీ జలవిద్యుత్‌కు 30,791 క్యూసెక్కులు, తెలంగాణా జలవిద్యుత్‌కు 37,882 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం నుండి ఔట్‌ఫ్లో 3,82,131 క్యూసెక్కులు ఉంది. జలాశయం పూర్తి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం జలాశయంలో 884.70అడుగులు నీరుఉంది. జలాశయం పూర్తి నీటిసామర్థ్యం 215, 807 టీఎంలు కాగా ప్రస్తుతం జలాశయంలో 213.88 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

మొక్క నాటిన వారే సంరక్షణ బాధ్యత చేపట్టాలి

విశాలాంధ్ర-సి.బెళగల్: ప్రతివిద్యార్థి మొక్కను నాటి సంరక్షణ బాధ్యతలు తీసుకొని పెంచాలని ఎంపీడీవో ఏసీ రాముడు, ఏపీ అల్లిపీరలు పేర్కొన్నారు. మనం వనం అనే మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన సి.బెళగల్‌లోని డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. ఏపీవో లక్ష్మన్న,ఈసీ వృద్వి, టిఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం సామాజిక బాధ్యత

విశాలాంధ్ర-ఆలూరు: స్థానిక పభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కల పెంపకం ప్రతిఒక్కరి సామాజికబాధ్యతని డా.అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ రమాదేవి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కలశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు చొరవ చూపాలని.. మొక్కలు పెరిగి మంచి వాతావరణంలోని ఇస్తూ కాలుష్యాన్ని నియంత్రిస్తాయన్నారు. విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కృపాకర్, శివ శంకర్, ప్రదీప్ నబిరసూల్, మల్లికార్జున, సురేష్, సుమన్‌రాజ్, నవీను మణిదీప్, చలపతి, విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పనకు కృషి-ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పత్తికొండ: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు తెలిపారు. శుక్రవారం జై భీమ్ యువత ఫౌండేషన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జై భీమ్ యువత ఫౌండేషన్ అధ్యక్షులు సోమన్న మాట్లాడుతూ జై భీమ్ యువత ఫౌండేషన్ సంస్థ ఏరాజకీయ పార్టీకి సంబంధించింది కాదన్నారు. సమాజంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో బత్తిన వెంకటరాముడు, తుగ్గలి నాగేంద్ర, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి క్రాంతినాయుడు,బీజేపీ నాయకులు శంకరయ్య చారి, కరణం నరేష్, యువ స్పందన సొసైటీ ఉపాధ్యక్షులు లక్ష్మన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు రవికుమార్, జై భీమ్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ఆంజనేయ పాత్రధారి అక్బర్ బాష కన్నుమూత

విశాలాంధ్ర-కర్నూలు : ప్రముఖ రంగస్థల ఆంజనేయ పాత్రను జిల్లా రంగస్థల వేదికలపై 800 సార్లు ఆంజనేయ పాత్రధారిగా భళారే ఆంజనేయ అనిపించుకున్న అక్బర్‌బాష శుక్రవారం అనారోగ్య కారణంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కన్నుమూశారు. చిన్నతనం నుండి అనేకమంది గురువుల దగ్గర భారత,భాగవత,రామాయణ రంగస్థల పాత్రలపై తనదైన శైలిలో ప్రదర్శన లిచ్చారు. జిల్లాలోనే కాక రాయలసీమలోనే ఆంజనేయ పాత్రలో జీవించి ప్రశంసలు పొందిన ఆకులేటి, లక్ష్మణరావుల తర్వాతి స్థానమన్నారు. మృతికి జిల్లా రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఘనంగా నివాళులు అర్పించారు.

వార్డుల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - నంద్యాల : వార్డు పర్యటనల్లో తమ దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరితగతిన పరిష్కరిస్తామని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎండీ ఫిరోజ్ అన్నారు. శుక్రవారం ఫరుక్ నగర్‌లో పర్యటించిన ఫిరోజ్‌కు అక్కడి స్థానికులు డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేదని, త్రాగునీరుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకపోవడం వైసీపీ కౌన్సిలర్ నీటినాలాపై అక్రమ కట్టడాలు కట్టాడని ఫిర్యాదు చేశారు. వార్డులో కృంగిపోయిన కరెంటు స్తంభాలు, వేలాడుతూ కరెంటు తీగలు వీధీ దిపాలు లేక రాత్రుల్లో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఫరూక్ నగర్‌లో ఏళ్ల తరబడిగా నెలకొన్న సమస్యలను రాష్ట్ర మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు సైలాబ్, జెఏసీ కన్వీనర్ గఫార్, మైనారిటీ నాయకులు సుభాన్‌తో పాటు వార్డు ప్రజలు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

ఎమ్మెల్యేపై వైసీపీ నాయకులు చేస్తున్నవని అసత్య ఆరోపణలే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఎమ్మెల్యే భూమా అఖిలప్రియపై వైసీపీ నాయకులు చేస్తున్నవని అసత్య ఆరోపణలేనని ఆళ్లగడ్డ మండల టీడీపీ కన్వీనర్ శీలం హరి కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే అఖిలప్రియ స్వగృహంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ నాయకులు నిరూపించలేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. వైసీపీలో కిషోర్ రెడ్డి కనీసం ఒక వార్డు మెంబర్, మండల స్థాయి క్యాడర్ లేదన్నారు. కిషోర్ రెడ్డి తనను నమ్ముకున్న వర్గీయులకే న్యాయం చేయలేక వైసీపీలోకి వెళ్లారన్నారు. ఆళ్లగడ్డలో అభివృద్ధికి మారుపేరు భూమా కుటుంబమేనన్నారు. తమ ఎమ్మెల్యేపై అనవ సరంగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరిం చారు. ఆళ్లగడ్డలో అక్రమ వసూళ్లు చేస్తున్నారని ఊరికే మాట్లాడుతున్నారని, ఎక్కడ వసూలు చేశారో ఆధారాలతో సహా ఎందుకు నిరూపించలేక పోతున్నారని ప్రశ్నించారు. మాజీ జెడ్పీటీసీ సుద్దపల్లె చాంద్ బాష మాట్లా డుతూ ఆళ్లగడ్డ పరిధిలోని ఏడు పీహెచ్సీల్లో 48 అదనపు బెడ్లను తీసుకొచ్చి వాటి అభివృద్ధికి ఎమ్మెల్యే అనుమతులు తీసుకొని వచ్చారన్నారు. అందుకు సంబంధించిన వర్క్ ఆర్డర్లను కూడా మీడియా ముందు ఉంచారు. మున్సిపాలిటీలో గేటు వసూలు రద్దు చేసేందుకు కౌన్సిల్ తీర్మాం అవసరమన్న విషయాన్ని వైకాపా నాయకులు మర్చిపోయారన్నారు. అభివృద్ధిలో ఆళ్లగడ్డను ముందుకు తీసుకెళుతున్న ఘనత ఎమ్మెల్యే అఖిలప్రియదే అన్నారు. చికెన్ షాపుల వద్ద నుంచి, శిల్పుల వద్ద నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఆరోపణలో ఎలాంటి నిజం లేదన్నారు. మర్రిపల్లె పాపిరెడ్డి మాట్లాడుతూ విద్యా కమిటీ చైర్మన్ పదవులకు డబ్బులు వసూలు చేశారని ఆరోపించారని రామతీర్థం (పుట్టాలమ్మ) క్షేత్రానికి వచ్చి ప్రమాణం చేస్తారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అఖిలప్రియపై అబద్ధపు నిందలు వేస్తే చూసి సహించేది లేదని హెచ్చరించారు. కౌన్సిలర్ హుస్సేన్ భాష, మండల టీడీపీ నాయకులు నల్లగట్ల బొమ్మిరెడ్డి, లక్ష్మి రెడ్డి, గూబగుండం సర్పంచ్ ఉపేంద్ర, ఓబులంపల్లి టీడీపీ నాయకులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

బెలగం పూజా వరకు వారంతపు స్పెషల్ హంసఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల మీదుగా భువనేశ్వర్ - బెలగం పూజా వారంతపు స్పెషల్ హంసఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు నడుస్తున్నట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ట్రెయిన్ నెంబర్: 02813 సెప్టెంబర్ 7న భువనేశ్వర్ నుండి బయలుదేరి నంద్యాలకు 8న ప్రతి ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు చేరుకొని గుంతకల్లు మీదుగా బెలగంకి మరుసటి రోజు ఉదయం 3 గంటలకు చేరుకుంటుందని, ట్రెయిన్ నెంబర్ 02814 బెల్గం నుండి భువనేశ్వర్ స్పెషల్ పూజా ఎక్స్ ప్రెస్ ప్రతి సోమవారం ఉదయం 7:30కు బెల్గం నుండి బయలుదేరి నంద్యాలకు సాయంత్రం 6:30కు చేరుకొని విజయవాడ, వైజాగ్ మీదుగా భువనేశ్వర్‌కు మంగళవారం మధ్యాహ్నం చేరుకుంటుందని నంద్యాల ఎంపీ, లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. ఈ రైలు సెప్టెంబర్ 7న నుండి నవంబర్ 30, 24న వరకు ప్రతి వారం 13 ట్రిప్పులు తిరుగుతుందని, నంద్యాల వాసులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. ఈ రైలు నంద్యాల జిల్లాలో నంద్యాల, డోన్ స్టేషన్ లలో ఆగుతుందని తెలిపారు.

బైరెడ్డిని విమర్శించే అర్హత పలుచానికి లేదు

విశాలాంధ్ర - నందికొట్కూరు: మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిని విమర్శించే అర్హత టీడీపీ మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర రెడ్డికి లేదని పగిడ్యాల టీడీపీ నాయకులు నాగటూరు ఎత్తిపోతల పథకం సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు పల్లె సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలం లోని లక్ష్మిపురం అంచె వద్ద గ్రామ రైతులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగటూరు ఎత్తిపోతల పథకం ద్వారా పగిడ్యాల, కొణిదెల, నాగటూరు, లక్ష్మాపురం గ్రామ రైతులకు గత ఏడాది సమృద్ధిగా సాగునీరు విడుదల చేశామన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా సొంత ఖర్చులతో మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందించామన్నారు. కొందరు తమపై తప్పుడు ఆరోపణలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాము అవినీతికి పాల్పడినట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. రైతులు సాగునీటి విషయంలో ఘర్షణ పడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో మాజీ ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి అందరూ ఐక్యంగా సాగునీరు వాడుకోవాలని సూచించారని తెలిపారు. అయితే కొందరు టీడీపీ నాయకులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మురళీ ధర్, హరి రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శికి గాయాలు

విశాలాంధ్ర -అవుకు: అవుకు పోలీస్ స్టేషన్ పరిధిలోని జమ్ములమ్మ ఆలయం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్నవరం పంచాయతీ కార్యదర్శి రాజేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. 108 ఈఎన్టీ జనార్దన్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని అన్నవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి గుండ్లసింగవరం గ్రామం నుండి అవుకు వస్తుండగా మార్గమధ్యంలో జమ్ములమ్మ ఆలయం వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్ను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడిన రాజేష్‌ను 108 వాహనంలో బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించినట్లు తెలిపారు.

బర్డ్స్‌లో ఘనంగా వనమహొత్సవం

విశాలాంధ్ర - చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలోని బర్డ్స్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్డ్స్ డైరెక్టర్ పాల్ రాజ రావు ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాల్ రాజరావు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. హెచ్ఎం సింధూర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడా ప్రతిభా అవార్డులకు ఎంపిక

విశాలాంధ్ర - రుద్రవరం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్షావలి జిల్లా క్రీడా ప్రతిభా అవార్డు లకు ఎంపికయ్యారు. ఈ నెల 29 జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి పద్మావతి నగర్‌లోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు పంపిన మెమెంటోలు, శాలువాలు, ధ్రువపత్రాలను అందజేశారు. అవార్డులు అందుకున్న హెడ్మాస్టర్ సుబ్బరాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్షావలి మాట్లాడుతూ జిల్లాస్థాయి క్రీడా పోటీల కు 25 మంది విద్యార్థులు రెజ్లింగ్ హ్యాండ్ బాల్ బేస్ బాల్ ,సాఫ్ట్ బాల్, జూడో, అథ్లెటిక్స్, పోటీలకు ఎంపికయ్యారన్నారు. రాష్ట్రస్థాయిలో జూడో క్రీడలో రెండవ స్థానం నిలిచారన్నారు, జాతీయస్థాయిలో బేస్బాల్ పోటీలకు విద్యార్థి ఎంపికయ్యారన్నారు. దీంతో అధికారులు క్రీడ ప్రతిభ అవార్డులు అందజేశారన్నారు.

ఎస్ఎంసీ చైర్మన్ ఎన్నిక పూర్తి

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: మండలంలోని పెద్దయమ్మనూరు ప్రాథమికోన్నత పాఠశాలలో యాజమాన్య విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఎట్టకేలకు శుక్రవారం ముగిసింది. ఈనెల 8న రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎంసీ ఎన్నికలు పాఠశాలల్లో నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే ఇక్కడ కోరం లేక రెండుసార్లు ఎన్నిక వాయిదా పడింది. ముచ్చటగా మూడోసారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఎన్నికల అబ్జర్వర్ వీర ప్రతాప్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. చైర్మన్ గా చిన్నబాదుల్లా, వైస్ చైర్మన్‌గా లక్ష్మీదేవిలను విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకున్నారు. ఎన్నికైన పాలకవర్గంతో ప్రధానోపాధ్యాయుడు ప్రమాణస్వీకారం చేయించారు.

పంట నమోదు తప్పనిసరి వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె: రైతులు తప్పనిసరిగా తమ పంటలను నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి అన్నారు. మండల పరిధిలో తమ్మడం పల్లె గ్రామ రైతు సేవా కేంద్రంలో వరి పంటలో ఎరువుల వాడకంపై రైతు లకు అవగా హన కల్పించారు. పంపిణీ వివరాలు తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర - రుద్రవరం: ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవడంలో భాగస్వాములు కావాలని రేంజ్ అధికారిశ్రీపతి నాయుడు తెలిపారు. శుక్రవారం నరసాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 76వ వన మహొత్సవంను నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 19 శాతం అటవీ విస్తీర్ణం ఉన్నందున అటవీ విస్తీర్ణాన్ని 33శాతం పెంచాలనే ఉద్దేశంతో ఖాళీగా ఉన్న ప్రతి ప్రదేశంలోను మొక్కలు నాటాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి గ్రామంలోని నాలుగు రోడ్ల కూడలిలో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ జి.శాంతకుమారి, గ్రామ పెద్దలు పెద్ద పకీరయ్య, నంద్యాల రామచంద్ర రెడ్డి ఎంపీటీసీ సభ్యులు, నర్సాపురం గ్రామ ప్రజలు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ మనోరంజన్ ప్రతాప్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ బాబు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకృష్ణ భగవాన్ గ్రామోత్సవం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని బందార్లపల్లి గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలలో భాగంగా దేవదేవుని శ్రీకృష్ణ భగవాన్ గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు. త్రైత సిద్ధాంత ప్రబోధానంద సేవాసమితి ఇందు జ్ఞాన వేదిక బందర్లపల్లి కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున కొలువుదీరిన శ్రీకృష్ణుడి ప్రతిమకు ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 5వ రోజు శుక్రవారం శ్రీకృష్ణ భగవానుని ప్రతిమను ప్రత్యేకంగా అలంక రించిన పల్లకిలో ఉంచి గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం చేశారు. గ్రామ ప్రజలు దైవ దర్శనం చేసుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. మానవ రూపంలో అవతరించిన దైవభగవానుడే శ్రీకృష్ణుడు అన్నారు. సమస్త మానవజాతి ఎలా మెలగాలో గీతలో బోధించారని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు రామకృష్ణ, రాజశేఖర్, మల్లికార్జున, రాజు, నాగ సుబ్బరాయుడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 3న మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - నంద్యాల : నిరుద్యోగ యువతీ, యువకుల ఉద్యోగాలు పొందేందుకు వీలుగా సెప్టెంబర్ 3న మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ తెలిపారు. నంద్యాల నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సెప్టెంబర్ 3న మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని నంద్యాల నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని ఫిరోజ్ తెలిపారు. ఈ మేరకు ఫిరోజ్ చేతుల మీదుగా మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ నైపుణ్యాభివృద్ధి శాఖ జిల్లా అధికారులు ప్రతాప్ రెడ్డి, సుబ్బన్న, దూదేకుల హుస్సేన్ పాల్గొన్నారు.

అధికారులను సస్పెండ్ చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర - పాములపాడు : మండలంలోని వేంపెంట గ్రామం లో అతిసారా వ్యాధితో ప్రజలు అనారోగ్యాలకు గురై ఇబ్బందులకు గురవుతున్నారని, కలుషిత నీరు వల్లే అతిసారా ప్రబలిందని, నిర్లక్ష్యం వహించిన పంచాయతీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను తక్ష ణమే సస్పెండ్ చేసి మృతి చెందిన కుటుంబానికి ఎక్స్‌గ్రేసియో చెల్లిం చాలని సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ విద్యా సాగర్ నిర్లక్ష్యం వల్లే గ్రామాల్లో అతిసారా ప్రభలుతుందన్నారు. గతంలో మద్దూర్, చాబోల్ గ్రామాల్లో ఇలాగే జరిగాయని, అయినా ఆరడ బ్ల్యూఎస్‌డీఈ విద్యాసాగర్ బాధ్యతగా వ్యవహరించడం లేదన్నారు. మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలన్నారు. తక్షణమే బాధ్యులైన పంచాయతీఅధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎంపీడీవో కార్యాలయన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

పార్టీలకు అతీతంగా అభివృద్ధి

విశాలాంధ్ర - చాగలమర్రి: నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేశారు. పట్టణంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని ఆయా శాఖల అధికారులు వారి వారి శాఖల పరంగా వివరిస్తుండగా పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తీసుకొచ్చారు. పట్టణంలో పారిశుధ్య లోపం వెంటాడుతుందని నాయకులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. నీటి సరఫరాకు సంబంధించి క్లోరినేషన్ సక్రమంగా జరగడం లేదని, ఫలితంగా ప్రజలు ఎక్కువ మంది వైరల్ జ్వరాల బారిన పడుతున్నారని వైద్యులు అంజలి ఎమ్మెల్యేకు తెలిపారు. వర్షపు నీరు ఆసుపత్రి ఆవరణలో నిలిచి రోగులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని, పంచాయతీ అధికారులు, ఈవోపీఆర్డి విధుల్లో అలసత్వం లేకుండా ప్రజలకు మంచినీరు సరఫరా అయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఏవో రంగనేతాజీ మాట్లాడుతూ తమ శాఖ పరిధిలో వివరాలు చెబుతుండగా రైతు భరోసా కేంద్రాలు పని చేస్తున్నాయా అని ఎమ్మెల్యే అడుగగా అన్ని చోట్ల ఉన్నాయని సమాధానం చెప్పగా ఎన్నిచోట్ల మూతపడ్డాయో. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలానికి రూ.2.5కోట్లు నిధులు మంజూరయ్యాయని, అన్ని గ్రామాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఏడాది వరి నాటే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల పూర్తి ఆదేశాల అనంతరం నాట్లు వేసుకోవాలన్నారు. రైతులకు తెలుగు గంగ నీరు అందేలా చేయడం నాబాధ్యతని తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి లు రఫీ,అశీర్వాదమ్మ,వెటర్నరి ఏడీ వరప్రసాద్, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ మహబూబ్ దౌలా, పశు వైద్యులు, వివిధ శాఖల ఏఈలు, ఎంఈవోలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత సమిష్టిగా తీసుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల: ప్రతి ఒకరు మొక్కలు నాటి, సంరక్షణ బాధ్యతలను సమిష్టిగా తీసుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పిలుపునిచ్చారు. శుక్రవారం నూనేపల్లెలోని నూతనంగా నిర్మించిన మెడికల్ కాలేజీ ఆవరణలో నిర్వహించిన 75వ వన మహొత్సవ వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్ట్ అధికారులు రామకృష్ణ, బీఎన్ఎన్ మూర్తి, అటవీ శాఖ డీడీ అనురాగ్ మీన, డీఎఫ్ఓ శివ శంకర్ రెడ్డి, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆనంద్ కుమార్, 21వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వన మహొత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత సమిష్టిగా తీసుకో వాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్ట్ అధికారులు రామకృష్ణ, బీఎన్ఎన్ మూర్తిలు మాట్లాడుతూ 1950 నుండి వన మహొత్సవం పేరిట మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి 33 శాతం అడవుల విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. గురురాజా, వెంకటేశ్వర, విజయనికేతన్ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు, సుగాలి మెట్ట, ఎల్కే తాండ సుగాలీల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ 75వ వన మహొత్సవ కార్యక్రమంలో ఆర్డీవో మల్లికార్జున రెడ్డి, సబ్ డీఎఫ్‌వో, సూర్యచంద్రరాజు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు

- సామాజిక తనిఖీలో బయటపడ్డ వైనం
- రూ.5.86 లక్షల రికవరీకి ఆదేశం

విశాలాంధ్ర-అవుకు: మండలంలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో భారీ స్థాయిలో అవకతవకలు జరిగినట్లు సామాజిక తనిఖీలో బయటపడింది. మండల అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణంలో శుక్రవారం నిర్వహించిన సామాజిక బహిరంగ సభలో పిడి రామచంద్రారెడ్డి, ఏపీడీ బాలాజీ నాయక్ లు పాల్గొన్నారు. ఏప్రిల్ 1, 2023 నుండి మార్చి 31, 2024 వరకు జరిగిన ఉపాధి హామీ పనుల్లో సామాజిక తనిఖీని ఈ నెల 16వ తేదీ నుండి 28వ తేదీ వరకు నిర్వహించారు. మండలంలో 934 పనులకు 6 కోట్ల 34 లక్షల రూపాయలు ఖర్చు జరిగాయి. ఈ తనిఖీల్లో ఒక స్టేట్ రిసోర్స్ పర్సన్, 11 మంది డిస్టిక్ రిసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు. ఈ తనిఖీలలో పెద్ద ఎత్తున అవక తవకలు జరిగినట్లు గుర్తించారు. వివిధ పనులలో జరిగిన అవకతవకల్లో రూ.5.86 లక్షలు రికవరీకి ఆదేశించారు. ముఖ్యంగా మండలంలోని కుసు కుంట్ల, మన్నే నాయక తండా, కాశీపురం, చెన్నంపల్లి గ్రామాలలో పెద్ద మొత్తంలో అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ వెంకటరమణ, హౌసింగ్ ఏఈ కృష్ణారెడ్డి ఏపీవో విజయ్ గోపాల్, ఏపీఎం హనీఫా, వైస్ ఎంపీపీ రామప్ప, సర్పంచ్ మంద గురమ్మ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రీన్‌కో సంస్థపై చర్యలు తీసుకోవాలి

- నష్టపరిహారంలో అవినీతికి పాల్పడిన మాజీ ఎమ్మెల్యేపై విచారణ జరిపించాలి
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ను కలిసిన సీపీఐ నేతలు

విశాలాంధ్ర - నంద్యాల : గ్రీన్‌కో సంస్థపై చర్యలు తీసుకోవావాలని సీపీఐ నాయకులు కోరారు. పాణ్యం మండలం పిన్నాపురం, కందికాయపల్లి గ్రామాల్లో గ్రీన్ సంస్థ ద్వారా పూర్వీకుల నుండి సాగు చేసుకుంటూ పేద ప్రజల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను 2019 నుండి 2024 వరకు బలవంతంగా భూసేకరణ చేసి గ్రీన్‌కో సంస్థ ద్వారా భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించడంలో అనేక అవకతవకలు జరిగాయని, వాటిపై సీఐడీచే విచారణ నిర్వహించిలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎస్.రంగనాయుడు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్‌లు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని గ్రీన్‌కో సంస్థ ద్వారా పాణ్యం మండలం పిన్నాపురం గ్రామం కంది కాయ పల్లిలో సోలార్ హైడల్ ప్రాజెక్టుల ద్వారా సుమారు వేల కోట్ల రూపాయలతో పరిశ్ర మలు స్థాపిస్తున్నారన్నారు. ఈ పరిశ్రమల స్థాపనలో రైతుల నుండి భూములను బల వంతంగా లాక్కొని, దౌర్జన్యం చేసి భయ భ్రాంతులకు గురిచేసిన అప్పటి ఎమ్మెల్యే కాట సాని రాంభూపాల్ రెడ్డి వేల కోట్ల రూపా యల అవినీతికి పాల్పడ్డాడని, దీనిపై సమగ్ర విచారణ నిర్వహించాలని మంత్రిని కోరారు. అప్పటి డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున రెడ్డి అండతోనే భూముల కుంభకోణం జరిగిం దని, డిప్యూటీ తహసీల్దారు మాజీ ఎమ్మెల్యేకి అనుకూలంగా వ్యవహరించి రికార్డ్స్ ఆర్ఓఆర్, ఆర్ఎస్ఆర్, ఆన్‌లైన్ సైతం తారుమారు చేసి బినామీ పేర్ల మీద తప్పుడు రికార్డులు సృష్టించి గ్రీన్ కో సంస్థ ద్వారా పరిహారం తీసుకున్నారని వారు ఫిర్యాదు చేశారు. స్పందించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ గ్రీన్‌కో సంస్థలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లింపు లో అవినీతికి పాల్ప డిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అక్రమాలపై, ఆయ నకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని, దీనిపై జిల్లా కలెక్టర్ తో సమగ్ర విచారణ నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.